# చేవెళ్ల గడ్డ.. కాసానిదే..



**బడుగులమంతా ఏకమై గెలిపించుకుంటామని స్పష్టీకరణ**

**జాగ్రత్తగా లేకుంటే రాజకీయ నాయకులు చిన్నచూపు చూస్తారని హెచ్చరిస్తున్న బీసీ సంఘాల నేతలు**

రాజ్యాధికారం కోసం బడుగులమంతా ఏకమవ్వాల్సిన సమయం వచ్చిందని బీసీ సంఘాల నేతలు పేర్కొంటున్నారు. బీసీల పక్షాన ప్రశ్నించే గొంతుకగా ముందుండి పోరాటం చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని స్పష్టం చేస్తున్నారు. బడుగులు బలపడొద్దని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను ఈ ఎన్నికల్లోనే తిప్పికొడదామని పిలుపునిస్తున్నారు. వాస్తవాలను గ్రహించి ముందుకు సాగితే రాజ్యాధికారం తప్పకుండా సాధ్యమేనని చెబుతున్నారు. బీసీ బిడ్డను గెలిపించుకోకపోతే రాజకీయ పార్టీలు బీసీలను చిన్నచూపు చూస్తాయని హెచ్చరిస్తున్నారు. అలాంటి పరిస్థితి రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని.. బీసీలను ఓటు బ్యాంకుగా చూసే నాయకులకు ఈ ఎన్నికల్లో వేసే ప్రతి ఓటూ చెంపపెట్టులా ఉండాలని సూచిస్తున్నారు. చేవెళ్ల గడ్డపై 'కాసాని'దే జయకేతనమని, బడుగులమంతా ఏకమై గెలిపించుకుని తీరుతామని ప్రతిన బూనుతున్నారు.

**- రంగారెడ్డి, ఏప్రిల్ 25 (నమస్తే తెలంగాణ)**

### కాసానికి బీసీల మద్దతు ఉంటుంది..



**-శంకర్ యాదవ్, రామన్నగూడ మాజీ సర్పంచ్ ,చేవెళ్లటౌన్**

బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు సముచిత ప్రాధాన్యమిచ్చింది. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు కేసీఆర్ టికెట్ కేటాయించడంతో ఆయన్ను గెలిపించుకోవాల్సిన బాధ్యత బీసీలందరిపైనా ఉన్నది. కాసానిని గెలిపించి.. బీఆర్ఎస్ అధినేతకు బహుమతిగా ఇద్దాం.

### ఎగిరేది గులాబీ జెండానే..



**- శ్రీనివాస్, నారాయణదాస్‌గూడ, చేవెళ్లటౌన్**

చేవెళ్ల గడ్డపై ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురడం ఖాయం. కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో విజయం సాధిస్తారు. బీసీల కోసం గతంలో ఆయన అనేక ఉద్యమాలు చేశారు. బీసీలందరూ తమ ఓటును కారు గుర్తుకు వేసి కాసానికి మద్దతుగా నిలవాలి.

### పార్టీలకతీతంగా ఏకం కావాలి



**-రాజగోపాలచారి, మాజీ ఎంపీపీ దోమ**

చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో బీసీలే ఉన్నారు. అందుకే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీ బిడ్డకు పోటీ చేసే అవకాశం ఇచ్చారు. అందువల్ల బీసీలందరూ పార్టీలకతీతంగా ఏకమై కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి. బీసీల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడుతున్న వారికి సరైన బుద్ధి చెప్పాలి. కాసానిని గెలిపించి బీసీల ఐక్యతను చాటాలి.

### బీసీల సత్తా చాటాలి



**-నల్ల రామ్‌నాథ్, వికారాబాద్ జిల్లా బీసీ విద్యార్థి విభాగం జనరల్ సెక్రటరీ, అయినాపూర్, దోమ**

బీసీ యువత ఏ పార్టీలో ఉన్నా బీసీల ముద్దు బిడ్డ జ్ఞానేశ్వర్ గెలుపునకు కృషి చేయాలి. కాసాని జ్ఞానేశ్వర్ 96 బీసీ కులాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు. అలాంటి వ్యక్తికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసే అవకాశాన్ని కల్పించారు. అందువల్ల పార్టీలకతీతంగా బీసీ యువత, ఓటర్లు ఏకమై ఈ ఎన్నికల్లో కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుని.. మన సత్తాను చాటాలి.

### కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలి



**-బీ.రాజు ముదిరాజ్, బీసీ నాయకుడు, కొత్తగూడ**

బీసీలను విస్మరించే పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలంటే ఈ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌ను చేవెళ్ల నుంచి భారీ మెజార్టీతో గెలిపించాలి. ఆయన బీసీల పక్షాన ప్రశ్నించే గొంతుకగా ముందుండి పోరాటం చేస్తున్నారు. బడుగులు బలపడొద్దని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను ఈ ఎన్నికల్లోనే తిప్పికొట్టాలి.

### లోక్‌సభలో బీసీల వాణి వినిపిస్తుంది..



**-చింతల నవీన్‌కుమార్, ఐటీ ఉద్యోగి, కొత్తగూడ**

నిస్వార్థంగా బీసీల అభ్యున్నతికి కృషి చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌ను ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి బీసీపైనా ఉన్నది. ఆయన పార్లమెంట్‌కు వెళ్తే బీసీల సమస్యలు పరిష్కరమవుతాయి. మన వాణి లోక్‌సభలో వినిపిస్తుంది. ఓటు బ్యాంకుగా వాడుకునే రాజకీయ పార్టీల మాటలను నమ్మి మోసపోకుండా బీసీలు ఐక్యతతో ముందుకెళ్లాలి.

### బీసీలు మౌనం వీడాలి



**-ప్రదీప్‌కుమార్, లింగాయత్ సంఘం నాయకుడు, బడంగ్‌పేట**

బీసీలు మౌనం వీడాలి. బీసీలకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్న కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకోవాలి. మౌనంగా ఉండడంతోనే అధికారానికి దూరంగా ఉంటున్నాం. కాసాని గెలుపునకు బీసీల్లో ఉన్న అన్ని కులాలను ఏకం చేద్దాం. ఇంతకాలం వివిధ వర్గాల వారికి మద్దతు ఇచ్చాం.

### బీసీల ప్రాధాన్యత పెరుగుతుంది..



**నాగరాజు, బీసీ సంఘం నాయకుడు, బడంగ్‌పేట**

కాంగ్రెస్, బీజేపీలు బీసీలకు అన్యాయం చేస్తున్నాయి. బీఆర్ఎస్‌తోనే బీసీలకు న్యాయం జరుగుతుంది. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో బీసీ అభ్యర్థి అయిన కాసానిని గెలిపించుకుంటే రానున్న రోజుల్లో బీసీల ప్రాధాన్యత రాజకీయాల్లో మరింత పెరుగుతుంది. అన్ని పార్టీలు బీసీలకు సీట్లు ఇచ్చేందుకు ముందుకొస్తాయి. కాసాని గెలుపుతో బీసీల్లో చైతన్యం వస్తుంది.

### కాసాని విజయం.. బీసీల గెలుపు



**-గోపాల్ ముదిరాజ్, మండల ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి, యాలాల**

బీసీల గొంతుకను గత ప్రభుత్వాలు అణచివేశాయి. ఇప్పుడు మన గళం వినిపించాల్సిన సమయం వచ్చింది. అగ్రవర్ణ నాయకుల అహంకారపూరిత మాటలకు ఓటు ద్వారా సమాధానం చెప్పాలి. కొన్నేండ్లుగా బీసీలు రాజకీయంగా వెనుకబడిపోయారు. కాసాని గెలుపుతో బీసీల గొంతుక లోక్‌సభలో వినిపిస్తుంది. ఓటు మన చేతిలో ఉన్నది.. విజయం మన ముంగిట ఉన్నది. ఈ అవకాశాన్ని బీసీ బిడ్డలు చేజార్చుకోవద్దు.

### బీసీలు ఏకం కావాలి..



**-చాకలి వెంకటేశ్, హాజీపూర్, యాలాల**

కాంగ్రెస్ నాయకుల మాటలు బీసీలను అవమానపర్చేలా.. ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి. ఇప్పుడు బీసీల ఐక్యత చూపించాల్సిన సమయం ఆసన్నమైనది. రాజకీయంగా బీసీలను అగ్రవర్ణ నాయకులు ఎదుగనివ్వడంలేదు. బీసీలందరూ పార్టీలకతీతంగా ఏకమై చేవెళ్లలో కాసానిని గెలిపించి మన సత్తాను చాటాలి.

### జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుంటాం..



**-రవి, పట్లూర్, మర్పల్లి**

బీసీలందరం ఏకమై కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన కాసానికి బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ టికెట్ ఇవ్వడం సంతోషకరం. బీసీలను చిన్నచూపు చూస్తున్న పార్టీలకు కనువిప్పుకలిగేలా ఈ ఎన్నికల్లో కాసానిని గెలిపించుకుంటాం. బీసీలు ఐక్యంగా ఉంటే ఎలా ఉంటుందో అందరికీ అర్థమయ్యేలా చేస్తాం.

### బీసీలను ఏకం చేసిన నాయకుడు కాసాని



**- గోవర్ధన్, వికారాబాద్**

రాష్ట్రంలో 96 కులాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి వారి సమస్యలపై పోరాటం చేసిన ఘనత కాసాని జ్ఞానేశ్వర్‌కే దక్కుతుంది. అలాంటి నాయకుడిని గుర్తించిన కేసీఆర్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించడం గొప్ప పరిణామం. బీసీల సమస్యలు పరిష్కారం కావాలంటే కాసాని ఎంపీగా గెలవాల్సిందే. మన సత్తా చాటాల్సిందే.

### పార్లమెంట్‌లో చర్చించేవారు కావాలి



**-రాజు, శాస్త్రీపురం, రాజేంద్రనగర్**

పార్లమెంట్‌లో తెలంగాణ సమస్యలపై చర్చించేవారు కావాలి. అందుకు బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ బలపర్చిన కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిస్తేనే అది సాధ్యమవుతుంది. కాంగ్రెస్, బీజేపీల ఎంపీ అభ్యర్థులు ఎప్పుడూ రాష్ట్ర సమస్యలపై మాట్లాడడంలేదు. రాష్ట్రాభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం. పదేండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందింది.

### జాతీయ పార్టీలు ప్రజలను పట్టించుకోవు..



**-వెంకటరమణ, సులేమాన్‌నగర్ డివిజన్, రాజేంద్రనగర్**

జాతీయ పార్టీలు మన సమస్యలను పట్టించుకోవు. ఎన్నికలప్పుడే ప్రజల మధ్య హడావుడి చేసి.. ఆ తర్వాత కనిపించవు. కానీ.. బీఆర్ఎస్ పార్టీ అలా కాదు.. తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగా ఆ పార్టీ ఏర్పడింది. కాసాని జ్ఞానేశ్వర్‌ను బీసీలందరూ గెలిపించుకోవాలి. పార్లమెంట్‌లో బీసీల వాయిస్ వినబడాలంటే..బీసీ నాయకుడిని ఎంపీగా గెలిపించుకోవాలి.

# కాసాని గెలుపునకు కలిసికట్టుగా పనిచేయాలి

- సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్



శంషాబాద్ మండల బీఆర్ఎస్ నాయకులతో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, తదితరులు

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 25 : చేవెళ్ల ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ సూచించారు. గురువారం శంషాబాద్ మండలంలోని నర్కూడ, చౌదర్‌గూడ, కవ్వగూడ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే తన నివాసంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ బలపరిచిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపునకు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. గతంలో కేసీఆర్ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైయిందని విమర్శించారు. బీసీ నాయకుడైన జ్ఞానేశ్వర్ గెలుపునకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు వచ్చి బీసీ నాయకుడిని పార్లమెంట్‌కు పంపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా సాగు, తాగునీరు లేక ప్రజలు అల్లాడుతున్నట్లు తెలిపారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వందరోజుల్లోపే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిందని పేర్కొన్నారు. గ్రామాల్లో గత ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఉన్నాయని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిననాటి నుంచి ఒక అభివృద్ధి పని కాలేదని వివరించారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నీరటి రాజుముదిరాజ్, మాజీ సర్పంచ్‌లు రమేశ్‌యాదవ్, రాజ్‌కుమార్, గ్రామ కమిటీల అధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్‌గౌడ్, శేఖర్‌ముదిరాజ్, కాటి మురళి, నాయకులు ఎస్ శ్రీనివాస్, ముఖిత్‌బాయ్, పర్వాతం వెంకటయ్య, ఎర్ర సిద్ధులు, లింగం శ్రీశైలం, చంద్రశేఖర్ గౌడ్, వినోద్, కుమార్‌గౌడ్, ఆశోక్‌ముదిరాజ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకోవాలి..

**మున్సిపల్ కమిషనర్లు సుమన్‌రావు, శరత్‌చంద్ర**



శంషాబాద్ పట్టణంలోని నక్షత్ర విల్లాస్‌లో ఏర్పాటు చేసిన సమావేశం అనంతరం ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్ సుమన్‌రావు

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 25 : ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని శంషాబాద్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కమిషనర్లు సుమన్‌రావు, శరత్‌చంద్రలు సూచించారు. గురువారం శంషాబాద్ పట్టణంలోని నక్షత్ర విల్లాస్ కాలనీలోని ప్రజలతో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ అనే కార్యక్రమంలో భాగంగా ఐ ఓట్ ఫర్ షూర్ పేరుతో వారు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో ప్రజలదే కీలక పాత్ర అని.. అది కేవలం తమ ఓటుతోనే సాధ్యమని వివరించారు. వచ్చేనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రజల చేత ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపాలిటీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మయ్య, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ అనిల్, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

# వందశాతం పోలింగ్ నమోదుకు చర్యలు తీసుకోవాలి



యూసుఫ్‌గూడలో ఎన్నికల సిబ్బందికి ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిస్తున్న అధికారులు

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 25: లోక్‌సభ ఎన్నికల్లో వంద శాతం పోలింగ్ నమోదు అయ్యేందుకు ఎన్నికల సిబ్బంది కృషి చేయాలని జూబ్లీహిల్స్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, సికింద్రాబాద్ ఆర్డీఓ దశరథ్‌సింగ్ రాథోడ్ పేర్కొన్నారు. గురువారం యూసుఫ్‌గూడలో పార్లమెంట్ ఎన్నికల సిబ్బందికి ఓటరు స్లిప్పుల పంపిణీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఏప్రిల్ 26 నుంచి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్‌ల పంపిణీని ప్రారంభించి మే మూడవ తేదీ వరకు పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, జీహెచ్ఎంసీ 19వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సేవ ఎస్లావత్ మాట్లాడుతూ.. ప్రతి ఓటరుకు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. ఓటర్లకు ఓటరు స్లిప్‌లను ఇన్ఫర్మేషన్ స్లిప్‌లు అందించిన సమయంలో వారి ఫోన్‌నంబర్, సంతకం తీసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించిన సందర్భంగా ఇంటి గోడలపై ఓటు ప్రాధాన్యత స్లిప్‌లు అతికించాలన్నారు. సాధ్యమైనంత వరకు ఓటరును కలిసి ఓటు ప్రాధాన్యతను వివరించి.. పోలింగ్ రోజు విధిగా ఓటు వేసే బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకోవాన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ తాసీల్దార్, ఏఆర్ఓ నయా ముద్దీన్, యూసీడీ డీపీఓ వెంకట కిషన్‌రావు, ఏసీపీ రాణి, ఏఎంసీ కమల్, ఇన్‌చార్జి ఏఎంసీ బాలరాజ్, ఎస్ఎస్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కురుక్షేత్ర -24 క్రీడాపోటీలు ప్రారంభం



కురుక్షేత్ర-2024 క్రీడా పోటీల్లో అందించే ట్రోఫీని ఆవిష్కరిస్తున్న జేఎన్ఏఎస్ రిజిస్ట్రార్ సురేశ్, తదితరులు

బంజారాహిల్స్, ఏప్రిల్ 25: బంజారాహిల్స్ రోడ్ నం. 12లోని జవహర్‌లాల్ నెహ్రూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ స్టడీస్( జేఎన్ఐఏఎస్) ఆధ్వర్యంలో నిర్వహించే 'కురుక్షేత్ర-2024 క్రీడా పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. కళాశాల రిజిస్ట్రార్ డా.డి.సురేశ్ ఈ పోటీలను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ..రాష్ట్రంలోని పలుప్రాంతాల్లోని 10 ఆర్కిటెక్చర్ కళాశాలలనుంచి 12 రకాలైన క్రీడల్లో విద్యార్థులు పాల్గొంటారని వెల్లడించారు. క్రీడలతో పాటు ఫ్యాషన్ డిజైనింగ్, ఫొటోగ్రఫీ, జర్నలిజం, తదితర అంశాల్లో కూడా పోటీలను నిర్వహించి బహుమతులు అందజేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ శాలిని, కో ఆర్డినేటర్ ఏకే సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతగల విత్తనాలు రైతులకు అందించాలి..

**రిజిస్ట్రార్ వెంకటరమణ**




సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ వెంకటరమణ

వ్యవసాయ యూనివర్సిటీ, ఏప్రిల్ 25 : వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నూతన వంగడాలను కనుగొని రైతులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ ప్రొ.జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. ఎం.వెంకటరమణ సూచించారు. గురువారం వర్సిటీ ఆడిటోరియంలో జరిగిన బ్రీడర్ విత్తనాల ఉత్పత్తి , మినీకిట్ల సరఫరాపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం రాష్ట్రంలో విప్లవాత్మక మార్పు సంభవించిందన్నారు. నూతన వంగడాల సృష్టి ,ప్రధానంగా తెలంగాణ సోన దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చిందని , అధిక దిగుబడి సాధించిందన్నారు. అదే స్థాయిలో మరిన్ని వంగడాలు అవసరమన్నారు. వివిధ పంటలకు సంబంధించిన నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి , మినీ సీడ్స్‌ల సరిపడ తదితర అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. వ్యవసాయ పంటల్లో అధిక ఉత్పత్తి , ఉత్పాదకతలు , లాభదాయకతలు, సాధించేందుకు అవసరమైన అనేక వంగడాలను పీజేటీఎస్ఏయూ రూపొందించిందని వెంకటరమణ తెలిపారు .వాటిని రైతులకు విస్తృతంగా తీసుకెళ్లడానికి అందరు కృషిచేయాలని సూచించారు. పీజేటీఎస్ఏయూ పరిశోధనా సంచాలకులు డా. పి రఘురామిరెడ్డి, సీడ్ రీసెర్చ్ ట్రైనింగ్ సెంటర్ సంచాలకులు డా. పి.జగన్మోహన్ రావు పాల్గొన్నారు. వ్యవసాయశాఖ అదనపు సంచాలకులు కె.విజయ్‌కుమార్, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ రీజినల్ మేనేజర్ బ్రిటో , విత్తనాభివృద్ధి సంస్థ టీఎస్ఎస్‌డీసీ మేనేజర్ సంధ్యారాణి , తెలంగాణ రాష్ట్ర సీడ్ ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ కె. శంకరయ్య, వివిధ ప్రైవేట్ రంగస్థలాలు , సీడ్‌మెన్స్ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు, రాష్ట్రనలుమూలలనుంచి వ్యవసాయ అధికారులు , శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# అవిశ్వాసం పెట్టాలని కలెక్టర్‌కు వినతి

మణికొండ, ఏప్రిల్ 25: నార్సింగి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులపై అవిశ్వాసం పెట్టాని పలువురు కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాస పత్రం అందజేశారు. ఈ మేరకు గతంలో బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన చైర్మన్ రేఖయాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేశ్‌యాదవ్‌లపై అవిశ్వాసం పెట్టాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన మెజార్టీ కౌన్సిలర్లు కలెక్టర్‌ను కలిసి విన్నవించారు. త్వరలోనే తేదీ ప్రకటిస్తే బల నిరూపణ చేస్తామని తెలిపారు. ఈ మద్దతుకు బీఆర్ఎస్‌కు చెందిన ముగ్గురు కౌన్సిలర్లు మద్దతు తెలిపినట్లు తెలిసింది.

# వ్యక్తి అదృశ్యం



చెన్నయ్య(ఫైల్)

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 25 : ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన గురువారం శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పెద్దషాపూర్ గ్రామానికి చెందిన వడ్డెమోని చెన్నయ్య(58) గత కొంతకాలం నుంచి మానసికంగా బాధపడుతున్నాడు. దీంతో కుటుంబ సభ్యులు 23న రాత్రి సమయంలో బయటికివెళ్లకుండా గేట్‌కు తాళం వేశారు. అయినా అతను రాత్రి 9 .30 గంటల సమయంలో ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు స్థానికంగా గాలించినా ఆచూకీ లభించలేదు. గురువారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# కార్మికులు హక్కుల కోసం ఉద్యమించాలి..




ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నరసింహా, తదితరులు

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 25: కార్మికులు పోరాటాలతో సాధించుకున్న హక్కులను కాపాడుకునేందుకు ఉద్యమించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ పిలుపు నిచ్చారు. మేడేకు సంబంధించిన వాల్ పోస్టర్ ను గురువారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు కనీస వేతనాలు,చట్టాలను అమలు చేయకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, నాయకులు పి.వెంకటయ్య, బి.కిషన్, కొమురెల్లిబాబు, లక్ష్మీబాయి, రమేశ్ పాల్గొన్నారు.

# పార్టీని మరింత బలోపేతం చేద్దాం : ఎమ్మెల్యే మాగంటి



బీఆర్ఎస్ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

ఎర్రగడ్డ, ఏప్రిల్ 25: పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అన్నారు. బోరబండలోని పలువురు డివిజన్ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన మాగంటి.. వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లుగా ప్రజలతో మమేకమై డివిజన్‌లోని అన్ని బస్తీలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించిన విషయాన్ని ప్రస్తావించారు. ప్రజల సమస్యలతో పాటు పార్టీ శ్రేణుల సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావు ఘన విజయానికి అందరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్, విజయ్‌కుమార్, ఆనంద్, యూసుఫ్, బాబూరావు, ధర్మ, సాయి, దేవ మణి, అజేయ, మేరీ, వెంకటేశ్, రామకృష్ణ, రవీందర్, లడ్డు, అమర్ పాల్గొన్నారు.

# ఆదివాసీ, గిరిజన హక్కులను పరిరక్షించాలి

**నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఉషా కిరణ్**




సమావేశంలో మాట్లాడుతున్న ఉషా కిరణ్

ఖైరతాబాద్, ఏప్రిల్ 25 : ఆదివాసీ, గిరిజనుల హక్కులను పరిరక్షించాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఉషా కిరణ్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎనిమిదేండ్లుగా ఆదివాసీలు, గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం, వారికి విద్య, వైద్యం రిజర్వేషన్ల పెంపు, ఎస్టీ కమిషన్, ట్రైబల్ యూనివర్సిటీ, పోడు భూముల శాశ్వత పరిష్కారం, జీవో నం.3 పునరుద్ధరణ, ట్రైబల్ కార్పొరేషన్ ఏర్పాటు, తదితర డిమాండ్ల సాధన కోసం వివిధ రూపాల్లో పోరాటాలు నిర్వహించామన్నారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో రాజ్యాంగాన్ని మార్చే పార్టీలను ఓడిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేడ విజయ్, మహిళా నాయకురాలు దేవర విజయ, బలుమూరి రామస్వామి, వినోద దేవరాయ సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రకళ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గోపినాథ్

ఎర్రగడ్డ, ఏప్రిల్ 25: బోరబండ డివిజన్ బీఆర్ఎస్ నాయకురాలు చంద్రకళ భర్త రంగాచారి అనారోగ్యం కారణంగా చనిపోయారు. విషయం తెలుసుకున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ గురువారం చంద్రకళ నివాసానికి వెళ్లి రంగాచారి మృత దేహానికి నివాళులర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట పార్టీ నేతలు విజయకుమార్, మేరీ, ధర్మ, బాబూరావు, దేవమణి, బాబూరావు ఉన్నారు.

**PUBLIC NOTICE**

This is to inform the general public that **Chinta Sasidhar Holdings Private Limited** is the owners of Duplex Unit No.203, First & Second Floors, "Lever Pool Residency", Built up area 4128 Sft, with an undivided share of land admeasuring 120 sq.yds., out of 600 sq.yds., M.No. 8-2-293/82/NL/77/203, Premises No. 8-2-293/82/NL/77, Plot No. 77, in Part of Survey no. 125 & 126, Situated at Layout of Vijaya Cooperative House Building Society, Jubilee Hills, Hyderabad who acquired the same vide Registered Sale Deed No. 2463/2021 dated 27-03-2021 The original link document Registered Sale Deed No. 1756/2008 dated 07-05-2008 is lost. Whosoever has found the above mentioned original document and whoever has got any claims or rights over the above mentioned property. Please contact

Sd/- **J.SIVANESAN,** Advocate
Contact No. 9393099915 within 10 days from date of publication of this notice.